# గాయం

కప్పగంతుల మల్లికార్జున రావు



ఒంటరిగా బస్సు దిగి చుట్టూ చూసింది పద్మిని.

జన సంచారం ఎక్కడా ఉన్న జాడ లేదు.

నల్లటి మేఘాల్ని కప్పుకొని ఆకాశం పెద్ద రాక్షసిలా కనిపిస్తోంది.

సాయంకాలం అయిదు గంటలకే లోకాన్ని కారుచీకట్లు కమ్మేశాయి.

'రైట్ రైట్!' బస్సు పెద్దగా అరుస్తూ వెళ్ళిపోయింది.

రోడ్డుకు కుడి పక్కన ఉన్న బాటన పోతే తను వెళ్ళాల్సిన ఊరు వస్తుందని పద్మినికి తెలుసు.

'ఆ బాటలో దొంగతనాలు, దోపిడీలు జరుగుతుంటా యమ్మా! ఆడదానివి. ఒంటరిగా ఎలా పోతావో, ఏమో! ఆడ తోడు చిక్కితే కాని పోవద్దు. జాగ్రత్త!' బస్సులో ప్రయాణీకులు చేసిన హెచ్చరిక ఆమెకు గుర్తుకొచ్చింది.

కానీ చిన్నప్పటినుంచీ పద్మినిని మొండిదాన్ని చేసేలా పెంచింది తల్లి.

"ప్రతి దానికీ భయపడే స్త్రీకి ఈ లోకంలో రక్షణ లేదమ్మా! స్త్రీకి ధైర్య సాహసాలు, తెగింపు కవచాలు. ఈ కత్తిని బహుమానంగా ఎల్లప్పుడూ నీతో ఉంచుకో!"

బొడ్లో కత్తిని ఒకసారి తడుముకొని, పమిటచెంగును భుజం చుట్టూ కప్పుకొని పద్మిని బాట వెంట చకచకా నడవసాగింది.

ఆమె ఆలోచనలు తల్లిమీదకు మళ్ళాయి.

ఆమె గొప్ప అందగత్తె. బాగా చదువుకుంది. తెలివితేటలు, ప్రపంచ జ్ఞానం పుష్కలంగా ఉన్నాయి.

అయినా స్త్రీగా జన్మించటం ఆమె జీవితానికి శాప మయింది.

ప్రేమించటం అన్న వీక్‌నెస్‌ను ఆడదానికే ఎందుకు పెట్టాడో సృష్టికర్త!

కాలేజీలో చదువుతుండగా ఆమె ఒక యువకుడిని ప్రేమించింది.

అతనూ ఆమెను ప్రేమించా నన్నాడు.

ఆమె గర్భవతి అయ్యాక అతనికి పెద్దలు గుర్తుకొచ్చారు. కులాలు గుర్తు కొచ్చాయి. అడ్రస్ లేకుండా పారిపోయాడు.

అయినా ఆమె బ్రతకాలనే అనుకొంది. పద్మిని పుట్టింది. ఉద్యోగం చిక్కింది.

అప్పుడు ఆమెను ప్రేమించా నన్నా డో పురుషుడు. పెళ్ళి చేసుకోటానికి సిద్ధపడ్డాడు. ఆమె పెళ్ళికి అంగీకరించిందాకా వదల్లేదు.

కానీ విధి ఆమెను మరోసారి వెక్కిరించింది.

భర్త ఏదో ఏక్సిడెంట్‌లో చనిపోయాడు.

పురుషుల మీద, పెళ్ళిమీద ఆమెకు ఇచ్ఛ చచ్చిపోయింది.

కానీ చుట్టూ ఉన్న పురుష ప్రపంచం ఊరుకొంటేనా?

వారి నుంచి రక్షించుకొంటూ, జీవితాన్ని కత్తిమీద సాములా గడిపింది.

స్వతహాగా సాధుశీలి అయిన ఆమె పులిలా మారింది.

స్త్రీకి అన్యాయం జరిగితే ప్రతిఘటించటం ఆమెకు వృత్తి అయింది.

"ఎవరికో అన్యాయాలు జరిగితే విరుచుకుపడుతున్నావు కదా? నీకు జరిగిన అన్యాయం మాటేమిటి? నీ బిడ్డ తన తండ్రి ఎవరని రేపు అడిగితే ఏం చేస్తావ్?"

ఆమె అప్పుడు, పెళ్ళి కాకుండా తనను తల్లిని చేసిన అతని ఆచూకీకోసం గాలించింది. అడ్రస్ తెలుసుకొంది.

అతను తన కెన్నడూ భర్త కాలేడు. అందుకు తను అంగీకరించదు.

కానీ అతను తన బిడ్డకు తండ్రి కావాలి.


అందు కతను అంగీకరించకపోతే...

ఆమె అతని వద్దకు బయలుదేరింది. కానీ విధి మళ్ళీ ఆమెను వెక్కిరించింది.

ఈసారి ఏక్సిడెంట్ ఆమెకు ఒక్కదానికే కాలేదు. ఆమె ప్రయాణం చేస్తున్న రైలు కయింది. ఆమెకు బలమైన గాయాలు తగిలాయి.

చనిపోయే ముందు పద్మినికి తండ్రి వివరాలు చెప్పింది.

నిన్ను తన బిడ్డగా అంగీకరిస్తే అతడేని



క్షమించు. అంగీకరించకపోతే మాత్రం నీ తల్లికి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకో!" ఆమె ఆఖరి కోరిక అది.

టపటప నెత్తిన చినుకులు పడ్డాయి.

ఆమె ఎదురుగ్గా అంతా చీకటి! ఎక్కడో కొంత దూరంలో మిణుకు మిణుకు మంటున్న దీపాల వెలుగులు!

తను వెళ్ళవలసిన ఊరు అదో, కాదో!

ఆ మీమాంసకు వ్యవధి లేదు.

ఆకాశం ఉరిమింది. మెరిసింది.

ఆ మెరుపు వెలుగులో అల్లంత దూరంలో పొలంలో ఓ చిన్న పాక తళుక్కుమంది.

ఆ పాక వైపు పరుగు తీసిం దామె!

** ** **

పొలంలో కొష్టం గోపాలరావుకి జైలులా కనిపిస్తోంది.

కొష్టం అని పేరే గానీ, ఫోమ్ బెడ్, సీలింగ్ ఫాన్, ఎటాచ్డ్ బాత్‌రూంలతో అట్టహాసంగా తనకోసం కట్టించుకొన్న ఆధునిక కుటీరం లాంటి గెస్ట్ హౌస్ అది!

గోపాలరావు కిప్పుడు అర్జెంటుగా ఆడ తోడు కావాలి.

ఇంట్లో భార్య ఉంది. కానీ చిన్నప్పటి నుంచి గోపాలరావుకు ఒక అలవాటు ఉంది.

భోజనంలోకి కూరలు వెరైటీగా ఉండాలి. ఇవాళ కూర రేపు వండకూడదు.

అతనికి వయ సొచ్చాక, కాలేజీలో చదువుతుండగా ఆడపిచ్చి పట్టుకుంది. అక్కడా ఇదే అలవాటు చేసుకొన్నాడు.

ఒకే స్త్రీతో గడపటం అతనికి బోర్. వెరైటీ కావాలి.

తండ్రి చనిపోయే ముందు అతనికి పెళ్ళి చేశాడు. కొడుకు అలవాటును మార్చటానికి అతను చాలా ప్రయత్నించాడు. కానీ సాధ్యం కాలేదు.

"ఒరేయ్! ఈ ఊరి పెద్దరికం ఎప్పటినుంచో మన వంశానికి ఉంది. నా తరువాత నువ్వే ఆ పెద్దరికానికి వారసుడి వవుతావు. ఆ పెద్దరికం నిలబెట్టుకోవాలంటే మనం కొన్ని నియమాలు పాటించాలి. నీ పాపిష్టి అలవాటును. ఊరి పొలిమేరల అవతలే ఉంచు. ఊళ్ళోకి తీసుకొస్తే భ్రష్టు పట్టి పోతావ్."

తండ్రి ఉపదేశ సారాన్ని గ్రహించి గౌరవించాడు గోపాలరావు.


చిన్నవాడైనా పెద్ద మనిషన్న పేరు తెచ్చుకొన్నాడు.

ఊర పొలిమేరకు అవతల ఉన్న పొలంలో ఆధునిక సౌకర్యాలతో కొష్టం కట్టుకొన్నాడు. ఆడ కోరిక కలిగినప్పుడు ఎక్కడినుంచో రహస్యంగా స్త్రీలను తెప్పించుకొంటాడు. ఊరి స్త్రీలను కన్నెత్తి చూడడు.

భార్య కిదంతా తెలుసు. అయినా అతడి నేమీ అనదు. అని లాభం లేదని ఆమెకు తెలుసు.

అందుకే భార్యంటే అతనికి గౌరవం, భయం కూడా.

ఆ రోజు అతని కా కోరిక కలిగింది. అందుకే




సాయంకాలానికల్లా కొష్టాని కొచ్చాడు. ఆవేళప్పుడు అతను కొష్టంలో ఉన్నాడంటే అర్థం ఊళ్ళో అందరికీ తెలుసు. అందుకే ఎవ్వరూ ఆ చాయలకి వెళ్ళరు.

కానీ ఆ రోజు అతను ఊహించిన సమయానికి పట్నం నుంచి రావాల్సిన వారు రాలేదు. కాగా హఠాత్తుగా మేఘాలు కమ్మి వర్షం వస్తోంది.

రావల్సిన వాళ్ళు వస్తారో, రారో?

అతనికి భయాందోళనలు పట్టుకొన్నాయి.

పిచ్చికుక్కలా గదంతా కలియతిరుగుతున్నాడు.

సరిగ్గా ఆ సమయంలో మెరుపు మెరిసింది.

ఆ మెరుపు వెలుగులో దూరంగా ఓ స్త్రీ రావటం అతని కంట బడింది.

అమ్మయ్య! వస్తోంది! ఈ రాత్రి వృథా కాదు.

శృంగార భావనలో పడ్డా డతను!

** ** **

పద్మిని పరుగెత్తుకుంటూ లోపలి కొచ్చింది.

వర్షంలో నిలువెల్లా తడిసిపోయింది. తడిసిన బట్టలు శరీరానికి అతుక్కుపోయి ఒంపుసొంపుల అందాన్ని ప్రదర్శిస్తున్నాయి.

పరుగెత్తి రావటంవల్ల అలసిపోయిన ఆమె గుండె అందంగా ఎగిరెగిరి పడుతున్నది. తడిసిన ముంగురుల నుంచి ముత్యాల్లా నీటి బిందువులు రాలి పడుతున్నాయి.

"వెల్ కమ్ డియర్. ఇంత ఆలస్య మయిందేం? కమాన్ క్విక్. తలుపు వేసెయ్యి" అంటూ టేప్ రికార్డర్ ఆన్ చేశాడు. మత్తు సంగీతం వినిపించసాగింది.

ఆమె తల ఎత్తి అతనివైపు చూసింది.

అతని కళ్ళు కామంతో నిండి ఉన్నాయి.

"మీరు ఎవరికోసం ఎదురుచూస్తున్నారో నాకు తెలియదు. నేను విజ్ఞానపురం వెళ్ళాలి. వర్షంలో తల దాచుకోటానికి ఇక్కడి కొచ్చాను."

ఆమె మాటలు అతనికి ఎంతవరకు వినబడ్డాయో, ఏమో!

"ఇక్కడి కొచ్చే వాళ్ళంతా మొదట్లో బెట్టు చేయటం మామూలేలే. ఫామిలీ స్త్రీలలా వేషాలు వేస్తే విలువ పెరుగుతుందని మీ ఆశ. నా కలాంటి పిచ్చివేషాలు నచ్చవని నిన్ను పంపించిన వారు చెప్పలేదా? నీకు డబ్బు కావాలి. అంతే కదా? కోరికలు తీర్చుకోటం ముఖ్యం కాని, నాకు డబ్బు ముఖ్యం కాదని తెలుసుకో. కమాన్... డోంట్ వేస్ట్ మై టైం." అతను లేచి వచ్చి ఆమె చెయ్యిని పట్టుకోబోయాడు.

"ఆగు. అడుగు ముందుకేస్తే చస్తావ్. నేను నీ వనుకొంటున్నట్టు వ్యభిచార స్త్రీని కాను. నీకోసం రాలేదు. విజ్ఞానపురంలో ఒకరి ఇంటికి వెళ్ళాలి. చాతనయితే సాటి మనిషిగా సాయం చెయ్యి. లేకపోతే నా దోవన నన్ను పోనియ్యి!" ఆమె వెళ్ళిపోవటానికి వెనక్కి నాలు గడుగులు వేసింది.

నోటి దగ్గరికి వచ్చిన అమృతభాండం జారిపోతున్న ట్లనిపించిం దతనికి.

వీల్లేదు. అలా జరగటానికి వీల్లేదు. ఈ రాత్రి తనకు శివరాత్రి కారాదు.

"ఆగు. ఎక్కడి కెళ్తావ్!"

అతను రెం డడుగులు ముందు కేశాడు.

ఆమె చర్రున వెనక్కి తిరిగింది.

అతను మీదికి రాబోతున్నాడు.

అయినా ఆమె భయపడలేదు. అరవలేదు. బొడ్లో కత్తి తీయలేదు.

ఎందుకంటే కాముకుడు బలహీనుడని

## చప్పట్లు

"నీకు డాక్టర్ కావాలని ఉందా? క్రికెట్ ప్లేయర్ అవ్వాలని ఉందా? లేక పైలట్ అవుతావా?" కొత్తగా క్లాస్‌కు వచ్చిన మాస్టారు గిరిప్రసాద్‌ను అడిగాడు.

"అదే వద్దండి. మైక్ ముందు ధైర్యంగా ఎన్ని, అబద్ధాలు చెప్పినా ప్రజలు చప్పట్లు కొట్టే రాజకీయ నాయకుడుగా కావాలని ఉందండి." హేపీగా చెప్పా డతను.

-డా. వేసారపు మాధవయ్య
[పుత్తూరు]

## దొంగలు

ఈసారి పండక్కి మా ఇంట్లోకి ఇద్దరు దొంగలు రాబోతున్నారు - తెలుసా?"

"అంత కచ్చితంగా ఎలా చెప్పగలుగుతున్నావ్?"

"మరి... పండక్కి రమ్మని అల్లు ళ్ళిద్దరికీ ఉత్తరాలు రాశానుగా!"

-వేంద్ర గోపాలకృష్ణ
[పెనుగొండ]

ఆమెకు తెలుసు. తన కామాన్ని చూసి భయపడి పారిపోయే ప్రయత్నం చేసే వారిపైనే అతను తన బలాన్ని ప్రదర్శించగలడు. నిలిచి ఎదుర్కొంటే అతను నిలవలేడు.

"ఛీ! బుద్ధి లేదూ? ఈ వయసులో నీకు పరాయి స్త్రీలు కావల్సి వచ్చిందీ? ఒక్కసారి నీ ఇంట్లోని భార్యను, నా ఈడు పిల్లల్ని గుర్తు చేసుకో. డబ్బుతో నీ కామాన్ని తృప్తి పర్చుకోగలవు. కానీ ఎంత డబ్బిచ్చినా నువ్వు నష్టపోతున్న ధర్మాన్ని కొనుక్కోలేవు. గుర్తుంచుకో!"

దగ్గరి కొచ్చిన అతడిని బలంగా ఒక్కనెట్టు నెట్టిం దామె.

ఆ తోపుకు అతను వెళ్ళి మంచానికి దగ్గరగా బొక్కబోర్లా పడ్డాడు.

ఆమె బయటికొచ్చి వర్షంలో తడుస్తూ చీకట్లో



మార్గాన్వేషణ చేసుకొంటూ నడవసాగింది.

** ** **

పద్మిని పొరపాటు పడలేదు. ఆమె సరిగ్గా తను వెళ్ళవలసిన ఊరునే చేరుకోగలిగింది. తను వెళ్ళాల్సిన ఇల్లు కూడా సులభంగా కనుక్కుంది.

ఆ ఇంటి ముందు కెళ్ళి తలుపు తట్టింది.

"ఎవరమ్మా నువ్వు? వర్షంలో బాగా తడిసిపోయావే. ముందర లోపలికి వచ్చి తల తుడుచుకొని చీర మార్చుకో. ఈలోగా వేడి వేడిగా బోర్నవిటా కలిపి ఇస్తాను. రామ్మా!" తలుపు తెరిచిన అరుంధతి పద్మిని చెయ్యి పట్టుకొని లోపలికి తీసుకెళ్ళింది. చీర ఇచ్చింది.

పద్మిని చీర మార్చుకొని బోర్నవిటా తాగాక కాని అరుంధతి మనసు కాస్తంత కుదట బడలేదు.

"ఇప్పుడు చెప్పమ్మా! ఏ ఊరు మీది? ఎవ రింటి కొచ్చావ్?"

"నేను మీ ఇంటినే వెతుక్కొంటూ వచ్చా నమ్మా!"

"అలాగా? సంతోషం. కానీ ఏం పనిమీదనో తెలుసుకోవచ్చునా?"

"మా నాన్నగారిని కలవటంకోసం వచ్చానమ్మా!"

"మీ నాన్నగారిని కలవటాని కొచ్చావా?"

"అవును. ఈ ఇంటి యజమాని నాకు జన్మ నిచ్చిన తండ్రి. ఆ వివరాలు చెప్పి మీ మనసును కష్టపెట్టం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే ఈ కొద్దిసేపట్లో మీరు దైవత్వ గుణాలున్న స్త్రీమూర్తిగా గ్రహించాను. అయినా చెప్పక తప్పదు."

"చెప్పమ్మా! నేనేం బాధపడను."

తన తల్లి కథను పద్మిని అక్షరం పొల్లు పోకుండా చెప్పింది.

"ఇన్నేళ్ళకు నీ తండ్రిని అన్వేషించమని, ఆ భగవంతుడే నీ తల్లి రూపంలో నిన్ను పంపించా డమ్మా. ఆయన నీకు జన్మ నిచ్చిన తండ్రి. కానీ నేను నీకు తల్లినే అనుకోమ్మా! నీ తల్లి లేని లోటు నీకు తెలియకుండా చూసుకొంటాను."

ఆమె ప్రేమకు, వాత్సల్యానికి పద్మిని కరిగిపోయింది.

ఎన్నెన్నో అవమానకరదృశ్యాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఊహించుకొని వచ్చిం దామె. కానీ ఈ ఆదరణ ఏమిటి?

"భార్యా భర్తలం ఇద్దరం ఇలాంటి పాపాలను ఎన్ని చేశామో! అందుకే భగవంతుడు మాకు సంతానాన్ని ఇవ్వలేదు. ఎక్కొచ్చిన కూతుర్ని మామీద కరుణ కలిగి భగవంతుడే పంపించాడు."

"అంటే మీ కసలు సంతానం కలగలేదా?"

"ఎందుకు కలగలే దమ్మా. పిల్లలు పుట్టారు. గర్భశోకాన్ని మిగిల్చి పోయారు."

"కానీ నాన్నగారు..."

కళ కళ లాడే అరుంధతి మొహం ఒక్క క్షణం కాంతి విహీనం కావటాన్ని పద్మిని గుర్తించింది.

"పనిమీద ఏదో ఊరు వెళ్ళా రమ్మా. ఇక ఈ రాత్రికి వచ్చే ఆశ లేదు. రేపు ఉదయానికల్లా వస్తారు. నువ్వు భోజనం చేసి విశ్రాంతి తీసుకోమ్మా!"

పద్మిని కాదనలేదు. ఎందుకంటే ఆమె మనస కిప్పుడు తృప్తిగా ఉంది. ఏదో సాధించిన ఆనందంతో నిండిపోయింది. అందుచేత కడుపులో ఆకలి విజృంభించింది.

"అమ్మా, పద్మినీ! నా బిడ్డలను గోరుముద్దలు తినిపించాలని, కలిపి ముద్దలు పెట్టాలని ఎన్నాళ్ళుగానో నా కో కోరిక ఉంది. బిడ్డగా వచ్చా వివేళ నువ్వు. అయినా నా తృప్తి కోసం ఈ రోజు నేను నీకు అన్నం కలిపి నోట్లో ముద్దలు పెడతాను. తినాలి. ఏమ్మా?"

"అలాగే నమ్మా! ఆనందంగా తింటాను. నాకుమాత్రం ఈ అదృష్టం ఎక్కడినుంచి వస్తుంది?"

అరుంధతి అన్నం కలిపింది. ముద్ద చేసి పద్మిని నోట్లో పెట్టబోతున్నది.

'అరుంధతీ!' తలుపు తట్టిన శబ్దంతో పాటు పిలుపు.

"ఆయ నొచ్చా రమ్మా! మీ నాన్నగారు! ను



హిమాలయ పర్వత శ్రేణులలో విహరించే పక్షి 'లామ్మర్‌గెయర్'. ఇది ఆకాశంలో విహరిస్తున్నపుడు గంటకు ఎనభై మైళ్ళ వేగంతో పయనిస్తుంది.

వల్లాల సుషమ
[బలపాల]

వ్వొచ్చావని తెలిసి వచ్చారేమో! తలుపు తీసి వస్తా నుండు."

సిద్ధాన్నం వైపు చూసి నిట్టూరుస్తూ లేచింది పద్మిని!

** ** **

"ఏమండోయ్! మనం ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న అదృష్టం ఇవాళ మ నింటిని వెతుక్కుంటూ వచ్చింది. ఏమిటో చెప్పుకోండి చూద్దాం." భర్త లోపలికి వచ్చీ రాగానే సంతోషంగా అంది అరుంధతి.

"నీ పజిల్స్ నేను విప్పలేనులే కాని విషయ మేమిటో చెప్పు." మొహం పక్కకు తప్పుకొని అన్నా డామె భర్త.

"మన కూతురు వచ్చిందండీ. తండ్రిని వెతుక్కుంటూ మీ బిడ్డ వచ్చింది."

"నా బిడ్డా!"

"అవును. మీ కన్నకూతురు. అదెలాగో మీకు తెలుసు. మిమ్మల్ని నేను తప్పు పట్టను. కానీ పద్మిని మన కూతురు. మ నింట్లోనే ఉంటుంది. లోకానికి భయపడో, మ రే కారణంగానో మీరు కాదనకూడదు. ఏం?"

"అలాగే అరుంధతీ. బిడ్డలు లేని కొరత నాకు మాత్రం లేదూ? ఎప్పుడో నేను చేసిన తప్పు వరంగా మారి నా ఇంటి కొస్తే నేను కాదంటానా? ఏదీ నా బిడ్డ... అమ్మా... పద్మినీ!" ఆనందంగా అతనే లోపలికి నడిచాడు.

అప్పుడు అతని మొహాని కయిన గాయాన్ని చూసిం దామె.

"అయ్యో! అదేమిటండీ. మొహాని కంత పెద్ద గాయం అయింది. బురదలో జారి పడ్డారా?"

భార్య మాటల్ని వినిపించుకోకుండా అతను లోపలికి నడిచాడు.

ఎదురుగా పద్మిని!

చూసి షాక్ తిన్నట్లయ్యాడు!

పద్మిని అతని కళ్ళలోకే సూటిగా చూస్తోంది.

"ఏమ్మా పద్మినీ! అలా చూస్తూ నిలబడిపోయావేం? ఆయనే మీ నాన్నగారు."

పద్మిని అరుంధతి వద్ద కెళ్ళి ఆమె కాళ్ళకు నమస్కరించింది. వెచ్చటి కన్నీటి బిందువులతో అభిషేకించింది.

"పద్మినీ! ఏడుస్తున్నావా?"

"ఏడవ్వాలో, నవ్వాలో తెలీటం లే దమ్మా! అందుకనే ఏడుస్తూ నవ్వుకొంటున్నాను. నవ్వుకోలేక ఏడుస్తున్నాను. నేను నా తండ్రిని వెతుక్కుంటూ వచ్చాను. దేవతలాంటి తల్లిని పొందాను. కానీ నా తండ్రి చనిపోయాడని కూడా, ఇప్పుడు తెలుసుకొన్నా నమ్మా!"

"పద్మినీ!"

"అవు నమ్మా! శరీరం బురదలో జారి పడితే కడిగి శుభ్రం చేసుకోవచ్చు. కానీ ఎంత వయసొచ్చినా కల్మషంలో పొర్లాడే మనసును ఎలా శుభ్రం చేయటం? అమ్మా! శరీరాని కయిన గాయాలు మందేస్తే మానిపోతాయి. కానీ మనసు కయిన కొన్ని గాయాలకు మందే ఉండ దమ్మా. ఎన్నటికీ మానవు."

"అంటే... అంటే..." అరుంధతి భర్త మొహంలోకి చూస్తూ అంది.

"నన్ను కన్న తల్లి ఈ కత్తిని నాకు బహుమతిగా ఇచ్చి పోయింది. ఈ కత్తిని ఉపయోగించాల్సిన అవసరం ఇవాళ వచ్చింది. కానీ నిన్ను చూశాక, నీ ప్రేమామృతం రుచి చూశాక, కత్తి కన్నా ప్రేమామృతం చాలా శక్తివంతమైనదని గ్రహించా నమ్మా!"

కత్తిని ఆమె పాదాల ముందుంచింది పద్మిని. చకచకా నడిచి వాకిట్లోకి వెళ్ళి చీకట్లో కలిసిపోయింది.

ఆ కత్తిని చేత తీసుకొని అగ్నికణాలు వెదజల్లుతూ అరుంధతి భర్తను చూసింది.

కానీ గోపాలరావు కళ్ళలో వర్షపుధారలు ఆమెను చల్లబర్చాయి.

"పదండి. ఎలాగైనా అమ్మాయిని తీసుకొద్దాం. గాయాన్ని మాన్పిద్దాం!" ★